
# EVENTS @ LBRCE:

## Global footprint!!! Our Faculty attend International conferences

As a validation of our robust R &D ecosystem, two of our senior faculty were invited to present research papers in prestigious international technical conferences in the USA. Dr.K.Harinadha Reddy, Dean-R&D presented a paper in an IEEE conference on "**Innovative Smart Grid Technologies**" at **Washington DC, USA** during the period i.e.19th- 22nd Feb, 2018. Similarly, Dr.T.Satyanarayana, Professor of EIE Department delivered an invited talk on "**Nanotechnology**" at Energy, Materials and Nanotechnology International Conference, Las Vegas, USA during the period i.e. 25th Feb. - 1st March, 2018 with partial financial assistance from SERB. The management, president, principal, faculty and students congratulated the professors.



***Snapshots of our faculty @ International conferences in USA***



***The Doctorate awardee posing with Principal and Vice principal***

## Superlative Academic achievement
## Senior Faculty awarded Doctorate

Sri. Y.Amar Babu, Assoc. Professor in the Dept. of Electronics & Communication Engineering, has been awarded the degree of DOCTOR OF PHOLOSOPHY (Ph.D.) for the thesis, entitled, **"Modelling and Design of Modified SDM Based Network on Chip"** by JNTU, Hyderabad under the guidance Dr.G.M.V.Prasad, Professor and Principal BVC Institute of Technology and Science, Amalapuram. The management, principal, vice principal, faculty and students congratulated the awardee on his stupendous academic achievement.

***Women's Day @ LBRCE***

The Saheli Girls' club organized a function to mark International Women's Day on 15th Mar'18. The chief guest, Smt.Chennupati Vidya, Ex.MP & Chairman, Vasavya Mahila Mandali, Vijayawada advised female faculty and students to aim high and strive towards a attaining a dignified status in society. Dr. M.Umavani coordinated the program.



***A view from the Women's Day function***



***A snapshot of the inaugural @ CSI Guest Lecture***

**Real time learning @ Guest Lecture on "Problem solving "**

LBECE CSI Student Branch organized a Guest Lecture on **"Enhancing Problem Solving Skills"** for CSE, IT & MCA students on17th Mar'18. Dr. M.Babu Reddy, HoD, CSE, Krishna University imparted hands-on guidance to students on Data structures. Prof. R.Chandrasekharam, Dean, Dr.Narayana Reddy, HoD,CSE and Dr. D.Nagaraju, HoD, IT and other faculty attended the inaugural program. Prof. S. Naganjeyulu coordinated the event.

***Shared learning at its best @ ISHREA Guest Lecture***

The Dept. of Aerospace Engineering organized a Guest Lecture on **"Study on Future Reusable Space Transportation System"** for ASE & MECH students on 29th Mar'18. Dr.Yonemoto Koichi, visiting professor from premier Japanese university, KYUSHU Institute of Technology interacted with students. On the sidelines of the visit, an in-principle agreement was finalized to enter into MOU for technology resources sharing between our college and the Japanese institution. Dr. Lovaraju, HoD, ASE coordinated the event.



**The Visiting Professor from Japan interacting with students**



***A view from the Career guidance session in EEE***

***Networking with Seniors @ interactive session by Alumni***

The Dept.of Electrical and Electronics Engineering conducted an Interactive Career Guidance session for students of III B.Tech on 6th Mar'18., Mr.Sk.Wasim Ahmed and Mr.A.Krishnanath, alumni of the Batch of 2013-2017, working as Software Engineers at Tech Mahindra provided hands-on career guidance to their juniors.

***Virtual Learning through NME-ICT***

LBRCE has been recognized as a Remote Center under the National Mission for Education through ICT (NME-ICT) by IIT-Bombay. Under the centre, a number of senior faculty are undergoing a 4-week Foundation program in ICT, commencing on 18th Mar' 18. Further, a Face-To Face interactive session through A-View was conducted on 11th & 17th Mar'18. Prof. KVSM Kumar coordinated the program.



***Going Digital!***

***Seminar on Digital Banking***

LBRCE NSS unit, in association with Central Bank of India conducted a workshop on **"Go Digital Go Cashless"** on 23rd Mar' 18**.** Sri.N.Srinivas, senior manager, IT operations, CBI, Vijayawada addressed faculty & staff members, in the presence of Dr.K.Sreenivasa Reddy, Vice Principal, HoDs, Deans and Priyesh Gowtham, Senior Manager,CBI, Mylavaram & Smt.Gayatri, Manger, LBRCE Branch. Mr.P.Ashok Reddy, NSS program officer coordinated the event.



***The Bank official addressing faculty and staff***

# DEPARTMENT ACTIVITIES:

**Research Activities (*Papers Published /Grants Received/Facilities developed*):**

***Dept. of ME***

- **Dr.K.Appa Rao** awarded a Minor Project entitled, **"**Experimental Investigation on Homogeneous charge compression Ignition Engine" to the tune of Rs.1,45,000/- by UGC on 8th Mar'18.
- **J. Venkata Somi Reddy, P.V.D. Vivek Kumar & Mallikarjuna Rao Dandu** published a paper entitled, "Design and FEA Analysis of Shafting System in a Fleet Support Vessel" in IJAERD, ISSN (O): 2348-4470 / ISSN (P): 2348-6406, Vol. 5, Issue.3, Mar'18.
- **B.Udaya lakshmi, K.N.D.Malleswara Rao & V.Shankara Rao** published a paper entitled, "A comprehensive review on the finite element analysis of mechanical components" in IJCRT, ISSN: 2320-2882, Vol. 6, Issue.1, Mar'18.
- **CH.Ratnam, B.Sudheer Kumar, and K.N.D.Malleswara Rao** published a paper entitled, "Effect of Twin-Pin Profile Tool on the Microstructure and Mechanical properties of Friction Stir Welded Dissimilar Aa2024 And Aa6061 Aluminium alloys" inn IJMET, ISSN. 0976-6340, Vol. 9, Issue. 3, Mar'18.
- **Siva Sankara Babu Ch, Viswanadh K.V, Venkateswa Rao T & Sudheer Kumar B** published a paper entitled, "Effect of Fiber Angle on Interlaminar Stresses of FRP Angle Ply Laminate" in IJCRT, ISSN: 2320-2882, Vol. 6, Issue.1, Mar'18.

***Dept. of ECE***

- **Mr.K.Rama Krishna** bagged 3290 rank in GATE-2018 conducted by IIT Guwahati

***Dept. of EEE***

- **G Nageswara Rao** published a paper entitled, "Cascaded Multi Level Inverter-based Active Power Filter For Harmonic Elimination" in the International Journal of Electronics, Electrical and Computational System, ISSN. 2348-117X, Issue. 3, Mar'18.

***Dept. of EIE***

- **Prof.G.Mallikarjuna Rao &K.Pavani** published a paper entitled, "Paper Based Piezresistive Sensor, using MEMS" in IJIREEICE, ISSN number 2321-2004, Vol.5, Issue.10, Oct'17.
- **Mr.G.Md.Rafi** published paper entitled, "Robot Control By Hand Gestures" in MAT journal of Embedded Systems and Processing, Vol. 3, Issue.1, Mar'18.

***Dept. of IT***

- **Dr. B. Srinivasa Rao, Dr. N. Gnaneswara Rao & Ms. T. Sravani** published a paper entitled, "Hybridized Neural Network Training Algorithm for Heart Disease Detection by Reducing Features to Improve Accuracy" in International Journal of Scientific Research and Review, ISSN no. 2279-543X, Vol. 7, Issue. 3, Mar'18.
- **K. Sudhakar, S. Naganjaneyulu & Y. Rama Mohan** published a paper entitled "A survey on computer automated trading in Indian stock markets" in International Journal of Mechanical and Production Engineering Research and Development, ISSN (P): 2249-6890/ ISSN (E): 2249-8001 Vol. 8, Issue. 1, Feb'18.

***Dept. of MBA***

- **Dr.V.V.Narsi Reddy** published a paper entitled, "Degree of Competition Indian Manufacturing Firms" in Asian Journal of Management, ISSN no. 0976-495X (P)/2321-5763(O), Vol.9, Special Issue.1, Jan- Mar'18.

# ***Guest Lectures / Workshops / Conferences / Seminars***

***Dept. of CSE***

- **Mr. K Ranga chary** attended a FDP on "CYBER SECURITY OPS" hosted by CISCO Networking Academy, 26th Feb to 2nd Mar'18.
- **Dr.Ch. Venkata Narayana and Dr.D.Veeraiah** addressed students of B.Tech VIII Semester on "**MAIN PROJECT CONTENTS"** on 2nd Mar'18.
- **Dr.Ch. Venkata Narayana & P Vamsi Naidu** attended "A view session on Foundation Program in ICT for Education under PMMM-NMTT, MHRD, Govt. of India at the LBRCE-Remote Center, 24th -25th Mar'18.
- **Mrs.KN Prasanthi** presented a talk on "Review on Privacy Preserving Data Mining" at the research colloquium on 6th Mar'18.
- **Mr.BV Siva Rama krishna** presented a talk on "Internet of Things" at the research colloquium on 13th Mar'18.
- **Dr.KSMV Kumar** presented a talk on "Internet of Things" at the research colloquium on 21st Mar'18.
- **Dr.K Venkateswara Rao** presented a talk on "Introduction to Machine at the research colloquium on 27th Mar'18.

***Dept. of MECH***

- **Mr.B.Sudheer Kumar** presented a paper entitled, **"**Engine Isolation Angular Mounts with Different types of Elastomers" at the international conference on "materials processing and Characterization" conducted by Dept. of Mechanical Engineering, GRIET, Hyderabad, in collaboration with MANIT, Bhopal, M.P. , 16th -18th Mar'18.
- **Dr. Appala Naidu Yalla** presented a talk on "A Continuum damage Mechanics approach for residual life assessment of piping components" at the research colloquium on 7th Mar'18.
- **J.Subba Reddy** presented a talk on "Temperature distribution in Electro Discharge machining for different materials" at the research colloquium on 14th Mar'18.
- **V.Dhana Raju** presented a talk on "Recent Advancements in Internal Combustion Engines**"** at the research colloquium on 21st Mar'18.

***Dept. of EIE***

- **Mrs.G.Anusha** presented a paper, entitled, "Design and Modelling of Nanorods for Display Applications" in the International Conference on "Innovations in Electrical ,Electronics, Power Smart Grids & Advance Computing Technologies(IEEPS-18)" at VNR Vignana Jyothi Institute of Engineering and Technology, Hyderabad,9th -10th Mar'18.

***Dept. of FED***

- **Dr.T.V.Naga Lakshmi** presented a paper entitled, "Decolourization of Textile Effluents by the Removal of Disperse Dye, using Activated carbon from Jackfruit Waste" at the National Seminar on "Novel Chemical Strategies for sustainable Environment" in PB Siddhartha College of Arts & Science, 22nd Mar'18.

## STUDENT ACHIEVEMENTS /ACTIVITIES:

***Dept. of CIVIL***

- **Mr. Vamsi Krishna, Balakrishna & Sriram Koushik** secured 5$^{th}$ position in CRIER contest, organized by IIT-Kharagpur, 9$^{th}$-11$^{th}$ Mar'18.
- **Mr. Swaroop kumar** secured 1$^{st}$ position in QUITZ contest organized IIT- Kharagpur, 9$^{th}$-11$^{th}$ Mar'18.
- **Mr. Vamsi Krishna** secured 3$^{rd}$ position in QUITZ contest organized by IIT- Kharagpur, 9$^{th}$-11$^{th}$ Mar'18.
- **Mr. Rahul Krishna** secured 1$^{st}$ position in RAMCO CONCRETE TEST contest organized by IIT- Kharagpur, 9$^{th}$-11$^{th}$ Mar'18.
- **Mr. Sri Ram Koushik** secured 5$^{th}$ position in Photography contest organized by IIT-Kharagpur, 9$^{th}$-11$^{th}$ Mar'18.

***Dept. of EEE***

- **Ms. S Renuka Devi**, B.Tech IV year, secured III position in Javelin throw event in the JNTU Kakinada Inter Collegiate Tournament (Central Zone) conducted at Aditya Engineering College Kakinada.
- **Ms. Mamatha, CH.**, B.Tech IV year, secured I position in Chess in JNTU Kakinada Inter Collegiate Tournament (Central Zone) conducted at Aditya Engineering College, Kakinada.

***Dept. of MCA***

- **Mr.Ch.Thirupathi Rayudu**, II Year secured 1$^{st}$ position in Mimicry contest organized by QIS College of Engineering, Ongole, 10$^{th}$ Mar'18.

## NSS ACTIVITIES:

- LBRCE NSS Unit organized Blood Donation Camp, in association with of Red Cross Society, Vijayawada in the campus on 7$^{th}$ Mar'18. Sri. Lakireddy Prasad Reddy, Vice chairman inaugurated the camp in the presence of Sri. G.Srinivasa Reddy, President, Dr. K.Appa Rao, Sri. K.Timma Reddy, Infra Director and others.



***The vice chairman inspecting the Blood Donation Camp***

**NSS Special Camp:**

LBRCE NSS unit conducted a special camp during the period i.e. $8^{th}$-$14^{th}$ Mar'18. While inaugurating the camp on $8^{th}$ March, Dr.K.Appa Rao, the Principal delivered a talk on “Creating awareness on Public Exams” for students of standard X at Girls High School,Mylavaram. Among others, Mr.P.Ashok Reddy, NSS Program officer, Ms.Sudha Rani, In-charge HM and other teachers were present on the occasion.







**Principal delivering talk on “ Public Exams”** **The rally on Road safety in progress…**

On $9^{th}$ March, the NSS Unit conducted an Awareness Program on “Helmet Usage and Prevention of Road Accidents”, in association with Mylavaram Police. Principal, Dr.K.Appa Rao and Mr.G.Rama Krishna, Sub-Inspector of police, Mylavaram advised students and the local public to maintain safety standards in driving. Under the supervision of Mr.P.Ashok Reddy, NSS Program officer, the volunteers distributed the pamphlets and greeted traffic violators with roses, in true Gandhigiri style .





**Distribution of Exam Kits to Exam-bound students** **Volunteers helping personnel @ Pulse polio program**

On Day 3, LBRCE NSS unit distributed Exam Kit to 118 students of standard X at Mylavaram Girls High School. Dr.K.Appa Rao, Principal presented the kits to students and advised them to focus on achieving better academic future. Mr.P.Ashok Reddy coordinated the event along with NSS volunteers. Smt.Sudha Rani, In-charge Head Mistress of the school and other teachers attended the program. On Day 4, the volunteers rendered facilitation services at various places of Mylavaram and Pondugala, our adopted village during AP State Govt.-administered Pulse Polio Immunization Program (Phase 2) on $11^{th}$ Mar' 18. On $12^{th}$ Mar'18, the NSS unit conducted various Games and Cultural events for students of MPUP and distributed prizes to encourage the aesthetic talents of children.

On 13th March, the LBRCE NSS unit, in association with Sowjanya Hospitals, Vijayawada conducted an orthopedic camp in Pondugala village. Dr.A.Suryanarayana Rao, senior orthopedic surgeon provided medical advice to a number of patients and distributed medicines free of cost. Dr.K.Appa Rao, Principal inspected the program and appreciated the good work done by the medical team as well as volunteers. The camp benefitted 80 villagers.




**Ortho camp in progress…** ***A Snap from the Pediatric camp***

On the last day of the special camp i.e.14th Mar'18, the NSS Unit conducted a Medical Camp for students of MPUP, Pondugala. Dr.N.Sararth Chandra, Physician, Govt. Hospital, Mylavaram did medical checkup of the school children and advised them the precautionary measures to be taken during summer. The camp benefitted 90 children. The valedictory function was conducted at MPUP School and highlighted the service motto of the NSS services as well as the action plan for next year was presented to the volunteers. Dr.K.Appa Rao, Principal and Mr.P.ashok Reddy,NSS Programme Officer attended the valedictory function as the chief guest and lauded the efforts of the college NSS unit. Smt.Visala, H.M of the school expressed thanks to the college management and appreciated the efforts of the entire NSS team. The volunteers actively participated in the camp, under the watchful supervision of the NSS program officer Mr. P.Ashok Reddy and coordinators from the various Depts.

The LBRCE NSS unit gifted stainless steel dinner plates to students of MPUP School, Pondugala on 19th Mar'18. Dr.K.Appa Rao, principal handed over the gifts in the presence of Smt.Visala, H.M of the school and Mr.P.Ashok Reddy, NSS Program officer and the volunteers.



***Principal distributing Dining plates to school children***

**INDUSTRIALVISIT**

- Students of MBA paid a field visit to KCP Sugar mills, Vuyyuru on 18th Mar'18.



***A view of the industrial visit by MBA students***

- **B.Tech III Yr. students of Civil Engineering visited the Milk Project** at Vijayawada on 16th Mar' 18.




***Civil Engg students snapped during industrial visit***

## ***<u>LBRCE IN NEWS</u>***



# పోటీల్లో విద్యార్థులకు పతకాలు

పతకాలు సాధించిన విద్యార్థులతో వైస్ ఛైర్మన్ ప్రసాదరెడ్డి, తదితరులు

**మైలవరం, న్యూస్‌టుడే:** జేఎన్‌టీయూ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ అంతర కళాశాలల స్థాయి పోటీల్లో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలను సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెస్ విభాగంలో ఎ. పద్మజ, ఎస్. దీపిక, జి. నందిని, పి. అనూష, సీహెచ్ మమత ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. అథ్లెటిక్స్ 200 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణం, 100 మీటర్ల పరుగు పందెంలో రజత పతకాలను వి. రేణుకారెడ్డి సాధించినట్లు తెలిపారు. జావెలిన్ త్రోలో ఎస్. రేణుకాదేవి, లాంగ్‌జంప్‌లో కె. వివేదిక కాంస్య పతకాలను, పురుషుల విభాగంలో కె. రవి హై జంప్‌లో, లాంగ్ జంప్‌లో వి. వినయ్‌కుమార్, రజత పతకాలను సాధించినట్లు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల వైస్ ఛైర్మన్ ప్రసాదరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు, ఉప ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రా డైరెక్టర్ తిమ్మారెడ్డి తదితరులు అభినందించారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

**మైలవరం, మార్చి 7 (ప్రభన్యూస్) :** ప్రమాదవశాత్తు గాయపడిన వారికి రక్తదానం చేయటం ప్రాణదానంతో సమానమని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ లకిరెడ్డి ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లకిరెడ్డి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజూ రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో ఎంతో మంది గాయాలుపడి ఆసుపత్రిల పాలవుతున్నారని అలాంటి వారికి రక్త దానం చేసినట్లయితే వారి కుటుంబాలను ఆదుకున్నవారవుతారని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి అపోహలు విడనాడి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. 47 మంది విద్యార్థినీ, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేవారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినందుకు ప్రోగ్రాం అధికారి పి అశోక్‌రెడ్డిని, విద్యార్థులను కళాశాల ప్రసిడెంట్ జి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. జి మదన్‌మోహన్, లకిరెడ్డి జయప్రకాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు, కె తిమ్మారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థినీ విద్యార్థులు

# శరీర సౌష్టవ పోటీలో బహుమతి

మైలవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి శరీర సౌష్టవ (బాడీ బిల్డింగ్) పోటీల్లో తమ కళాశాల ఐటీ మొదటి సంవత్సర విద్యార్థి సంజీవ్ భార్గవ్ తృతీయ స్థానం సాధించినట్లు మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అప్పారావు బుధవారం ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని, కోచ్ విక్రం, పీడీ రాజ్‌కుమార్‌ను కళాశాల ఉప ఛైర్మన్ ప్రసాదరెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఇన్‌ఫ్రా డైరెక్టర్ తిమ్మారెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు

## ఎల్బీఆర్‌సీఈ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రదానం

మైలవరం, మార్చి 8: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలోని అధ్యాపకులు వై. అమర్‌బాబు, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో మోడలింగ్ అండ్ డిజైన్ ఆఫ్ మోడిఫైడ్ ఎస్‌డీఎం బేస్డ్ నెట్‌వర్క్ ఆన్ చిప్ అనే అంశంపై చేసిన పరిశోధనకు పీహెచ్‌డీ ప్రదానం జరిగింది. ఈ పరిశోధనను అమలాపురానికి చెందిన బి.వి.సి ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డా.జి.ఎం.వి ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ పరిశోధనా ఫలితాలు వీఎల్ఎస్ఐ చిప్ డిజైన్‌లో ఉపయోగపడనుంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాసరెడ్డిలు అమర్‌బాబుకి అభినందనలు తెలిపారు.



అధ్యాపకునికి ప్రశంసాపత్రం అందజేస్తున్న అప్పారావు

## ఎల్‌బీఆర్సీఈలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

మైలవరం: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల రిమోట్ సెంటర్ ఫర్ నేషనల్ మిషన్ ఫర్ ఎడ్యుకేషన్-ఐఐటీ-బోంబే(ఆర్‌సీసీ, ఎన్‌ఎమ్‌ఈ-ఐసీటీ, ఐఐటీ-బోంబే) వారిచే గుర్తింపు లభించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. అప్పారావు ఆదివారం తెలిపారు. కళాశాలలో 15 రోజులుగా నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను నిర్వహించినట్లు చెప్పారు. 96 మంది అధ్యాపకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారన్నారు. అలానే డెవలప్‌మెంట్ ప్రోగాం ద్వారా అధ్యాపకులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఎల్‌బీఆర్‌సీఈ- ఆర్‌సీసీ కోఆర్డినేటర్ బీవీఎస్‌ఆర్ శివకుమార్, ఎస్‌డీసీ కోఆర్డినేటర్ డాక్టర్ కే.ఎస్.ఎమ్. వీ. కుమార్ సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో ఎల్బీఆర్సీఈ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

మైలవరం, మార్చి 9 (ప్రభన్యూస్): నియోజకవర్గంలోని గొల్లపూడిలో నిర్వహించిన
జాబ్ మేళాలో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఎ చదువుతున్న 19
మంది విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. ఈ జాబ్‌మేళాలో యురేఖ ఫోర్బ్,
సుభగ్రహ లో ఇరువురు చొప్పున డిహెచ్‌ఎఫ్ఎల్ 1, విఆర్ ఎంటర్ ప్రైజెస్‌లో 4,
సీఎమ్ఎస్ లో 3, కల్లం ఇండస్ట్రీలో 6, హెరిటేజ్‌లో 1 చొప్పున ఉద్యోగాలకు ఎంపిక
య్యారు. అంతేకాకుండా కెఎల్‌యు యూనివర్శిటీ బి క్విజ్ ఈవెంట్‌లో రూ. 10వేల
నగదు బహుమతిని పొందారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలు పొందిన, క్విజ్
పోటీలో నగదు బహుమతిని పొందిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల యాజమా
న్యం, ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు, అధ్యాపకులు ఎ.ఆదిశేషారెడ్డి అభినందించారు.

## సేవా భావంతో ప్రజలకు మేలు

పొందుగల(మైలవరం), న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ సేవాభావాన్ని కలిగి ఉంటే ప్రజలకు మేలు జరుగుతుందని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు పేర్కొన్నారు. పొందుగల ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థులకు, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం భోజన పళ్లేలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తాము గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సమస్యను తమ దృష్టికి తీసుకురావటంతో పళ్లేలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రోగ్రాం అధికారి అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయిని విశాల పాల్గొన్నారు.



భోజన పళ్లేలను అందజేస్తున్న ప్రిన్సిపాల్ అప్పారావు

# అంతర్జాతీయ సదస్సుల్లో ఎల్‌బీఆర్‌సీఈ ప్రొఫెసర్లు



సదస్సులలో పాల్గొన్న ప్రొఫెసర్లు

**మైలవరం, మార్చి 12:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ కె.హరినాధరెడ్డి, డాక్టర్ టి. సత్యనారాయణలు అమెరికాలో నిర్వహించిన వేర్వేరు అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. వాషింగ్టన్‌లో ఫిబ్రవరి 19 నుంచి 22 వరకు జరిగిన ఇన్నోవేటివ్ స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీ సదస్సులో ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.కె. హరినాథరెడ్డి ఫజ్జి ఇంఫెరేస్, ఏసీవో ఐలాండింగ్ డిటెక్షన్ అండ్ స్టెబిలిటి ఎనాలిసిస్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ పవర్ సిస్టమ్ అంశాన్ని సమర్పించి పాల్గొన్నారు. లాస్‌వేగాస్‌లో ఇమన్‌లాస్ వేగాస్ మీటింగ్ 2018 సదస్సులో, ఈఐఈ విభాగం ప్రొఫెసర్ డా. టి సత్యనారాయణ ప్రిపరేషన్ అండ్ క్యారక్టరైజేషన్ ఆఫ్ ఎంజీవో దోఫేడ్ హైలీబీ ఆక్టివ్ ఫసోఫాట్ గ్లాస్సెస్ విత్ కంట్రోల్లబుల్ బయోడిగ్రడబిలిటీ అంశాన్ని సమర్పించి అధ్యక్షత వహించారు. డీఎస్‌టీ, ఎస్‌ఈఆర్‌బీ, యుజీసీ ఫండింగ్ ద్వారా ఈ ప్రొఫెసర్లు సదస్సులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.కె.హరినాథరెడ్డి, డా.టి. సత్యనారాయణలను కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి, కో చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్‌రెడ్డి, వైస్ చైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి, ప్రెసిడెంట్ జి. శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ అప్పారావు, తదితరులు అభినందించారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చెన్నుపాటి విద్య

**మైలవరం టౌన్, మార్చి 15:** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని వాసవ్య మహిళా మండలి చైర్మన్, మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య అన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అభివృద్ధి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ అన్నిరంగాలలో మహిళలు ముందంజలో ఉండాలన్నారు. కళాశాల స్థాయి నుంచే విద్యార్థినిలు వారికి ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, కళాశాల తరపున సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా చెన్నుపాటి విద్యను, చిన్న వయస్సులోనే కరాటే విద్యలో పేరుపొందిన సాయిరేఖను డా. బి. సామ్రాజ్యలక్ష్మి, డా.యం. ఉమావాణిలు సన్మానించారు. 800 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతికతపై అవగాహన అవసరం



**మాట్లాడుతున్న యోనిమోటో కోషి**

**మైలవరం:** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని జపాన్ దేశానికి చెందిన క్యూషూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్పేస్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ యోనిమోటో కోషి తెలిపారు. మైలవరం లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్, ఏరోస్పేస్ విభాగాల ఆధ్వర్యంలో స్టడీ ఆన్ ఫ్యూచర్ రీయూజబుల్ స్పేస్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్ అనే అంశంపై గురువారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోనిమోటో కోషి అంతరిక్ష రవాణా వ్యవస్థపై జపాన్ శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు వివరించారు. భవిష్యత్తులో జరగబోయే మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జపాన్ దేశంలో భారతీయులకు ఉన్న విద్యావకాశాలు వివరించారు. కళాశాల అధ్యక్షుడు జి.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కే. అప్పారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. శ్రీనివాసరెడ్డి, ఏరోస్పేస్ విభాగాధిపతి డాక్టర్ పి.లోవరాజు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి


## సాంకేతికతపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న బాబురెడ్డి

మైలవరం: సాంకేతికత, ప్రోగ్రామింగ్‌పై పట్టు సాధిస్తే సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగావకాశాలకు కొదవలేదని కృష్ణా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం. బాబురెడ్డి తెలిపారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎల్‌బీఆర్‌సీఈ-సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సీఎస్ఈ, ఐటీ, ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రోగ్రామింగ్‌పై శనవారం అవగాహన కల్పించారు. డాక్టర్ బాబురెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ రంగంతో సంబంధం లేకుండా నేటి ప్రపంచాన్ని ఊహించలేమని, అటువంటి కంప్యూటర్ పనిచేసేది ప్రోగ్రామింగ్ సహాయంతోనే అన్నారు. ప్రోగ్రామింగ్‌లో అత్యున్నత స్థాయిలో భారతీయులు ఉండటం వలనే అత్యంత ప్రముఖ ఐటీ కంపెనీలకు మన వారే సీఈఓలుగా ఉన్నారని, భవిష్యత్తు తరం కూడా అదే బాటలో నడవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. అప్పారావు మాట్లాడుతూ అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ప్రోగ్రామింగ్ స్కిల్స్ అభివృద్ధి అవుతాయన్నారు. స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డీన్ డాక్టర్ ఆర్. చంద్రశేఖరం ప్రసంగించారు. కళాశాల అధ్యక్షుడు జి. శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలతోనే పారదర్శక పాలన



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ మేనేజర్ శ్రీనివాస్

మైలవరం, మార్చి 23 (ప్రభన్యూస్) : దేశంలో నల్లధనాన్ని పారద్రోలేందుకు పారదర్శకపాలనకు నగదు రహిత లావాదేవీలే శరణ్యమని విజయవాడ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఐటీ ఆపరేషన్స్ సీనియర్ మేనేజర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో నగదు రహిత లావాదేవీల వల్ల కలిగే ఉపయోగాలు అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నగదుతో మాత్రమే లావాదేవీలను నిర్వహించటం వలన చాలా వ్యాపారాలు లావాదేవీల పన్ను పరిధిలోకి రాకుండా తప్పించుకుంటున్నాయని, దీంతో దేశం ఎంతో నష్టపోతుందని, పన్ను కట్టేవారు తక్కువగాను, పన్నులు ఎక్కువగాను వుంటున్నాయని తెలిపారు. నగదు రహిత వ్యవస్థ ద్వారా అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని రాబోయే రోజుల్లో అన్ని లావాదేవీలు నగదు రహితంగా మార్చటం భారత ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అందుబాటులో వున్న ఏటీఎం సెంటర్లను తీసివేసే అవకాశం వుందని, కనుక ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీల గురించి అవగాహన కలిగి వుండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి మొబైల్ అప్లికేషన్, భారత ప్రభుత్వం రూపొందించిన మొబైల్ అప్లికేషన్‌ల ద్వారా నగదు లావాదేవీలు జరపటంపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు మాట్లాడుతూ పన్ను పరిధిలోకి వస్తున్న లావాదేవీలు తక్కువగా వుండటం వలన పన్నుభారంలో అధిక శాతాన్ని వేతన జీవులు నిజాయతీ పరులైన వ్యాపారులు భరించాల్సి వస్తుందన్నారు. మైలవరం సెంట్రల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ త్రియేష్‌గౌతమ్, కళాశాల సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ గాయత్రి, వైస్‌ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్‌రెడ్డి, డీన్స్, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి అశోక్‌రెడ్డి, డా. సువితాకుమార్‌రాత్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అప్పారావు

మైలవరం, మార్చి 8 (ప్రభన్యూస్) : విద్యార్థులు క్రమ శిక్షణతోను ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె అప్పారావు సూచించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షా విధానంలో మెళకువలు, మంచి ఫలితాలు సాధించటం అనే అంశంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అప్పారావు ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ చదువుకుంటేనే ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే అవకాశం వుంటుందని విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వినాలని సూచించారు. మనసు ప్రశాంతంగా వుంచుకుంటే చదివిన వాటిని బాగా గుర్తుంచుకునే అవకాశం వుంటుందని పరీక్షలు వ్రాయగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి పి అశోక్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

ఎస్ఐ రామకృష్ణ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మైలవరం: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినపుడు వాహన చోదకులకు ప్రాణ రక్షణ ఉంటుందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వాహన చోదకులకు హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలు, వాహనాలు నడుపుతున్నపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించండి-ప్రాణ రక్షణ పొందండి అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారుల్లో ర్యాలీ నిర్వహించారు. ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ నిబంధనలు ప్రకారం వాహనాలు నడపాలని, అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఎల్‌బీఆర్‌సీఈ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి పి. అశోక్‌రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### జాబ్‌మేళాలో విద్యార్థుల ప్రతిభ

జాబ్ మేళాలో విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఉద్యోగాలకు 19 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో గొల్లపూడిలో జాబ్ మేళా నిర్వహించగా తమ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు 19 మంది ఎంపికయ్యారన్నారు. అలాగే కేఎల్ యూనివర్సిటీ బీ-క్విజ్ ఈవెంట్‌లో రూ.10వేలు నగదు బహుమతి పొందిన విద్యార్థిని, ఎంపికైన విద్యార్థులను, విభాగాధిపతి డాక్టర్ ఏ.ఆదిశేషారెడ్డిని అధ్యాపకులు అభినందించారు.

# విద్యార్థి దశ నుండే సేవాభావాన్ని అలవరచుకోవాలి





కిట్స్ పంపిణీ చేస్తున్న అప్పారావు

మైలవరం, మార్చి 10: విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ సేవాభావాన్ని అలవరచుకోవాలని ఎల్బీఆర్సీఇ ప్రిన్సిపాల్ కె అప్పారావు అన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ స్పెషల్ క్యాంపులో భాగంగా మూడో రోజైన శనివారం వాలంటీర్లంతా స్వచ్ఛందంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్‌లు బహూకరించారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలన్నారు. తమ కళాశాల వాలంటీర్లు ఈ విషయంలో ముందుండటం హర్షణీయమన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ అశోకరెడ్డి మాట్లాడుతూ తమ యూనిట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మైలవరం పొందుగలలోని సుమారు 132 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు ఆరు వేల రూపాయల విలువైన పరీక్ష కిట్‌లను అందించినట్లు తెలిపారు. ఈ కిట్‌లో పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్, స్కేల్, కంపాస్ వంటి సామాగ్రి ఉంటాయని తెలిపారు. స్వచ్ఛందంగా విద్యార్థినులకు పరీక్ష కిట్‌లు బహూకరించిన వాలంటీర్లను పలువురు అభినందించారు. స్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం సుధారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

[illegible]ం, మార్చి 12: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సహ విద్యా కార్యక్రమాలలో రాణించాలని ఎల్బీఆర్సీఇ ప్రిన్సిపాల్ కె అప్పారావు అన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ఐదవ రోజైన సోమవారం మండలంలోని పొందుగల ఎంపియుపి స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సహ విద్యా కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా అప్పారావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. సహవిద్యా కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీయవచ్చని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ పి అశోక్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు తరగతి గదులకు పరిమితం కాకుండా అన్ని అంశాలలో రాణించాలని అందుకు స్కూల్ స్థాయిలో చక్కని ప్రణాళికలను ఏర్పాటు చేసుకుని సహ విద్యా కార్యక్రమాలలో నిష్ణాతులు కావాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు స్వచ్ఛభారత్, గ్రామీణ విద్యా వికాసం అనే అంశాలపై రాతపరీక్ష, పెయింటింగ్, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన వారికి బహుమతులు ముగింపు కార్యక్రమం రోజున అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, స్కూల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు

# వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు

**పొందుగల(మైలవరం), న్యూస్‌టుడే:** వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు చాలా మేలు కలుగుతుందని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అప్పారావు . పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పొందుగలలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఎముకల వైద్య నిపుణుడు సూర్యనారాయణరావు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ విద్యార్థులు గ్రామంలో చేపట్టిన సర్వేలో ఎక్కువ మంది మోకాళ్లు, మోచేతులు నొప్పులతో బాధపడుతున్నట్లు గుర్తించారని తెలిపారు. అందువల్లనే ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆహార నియమాలను వైద్యుడు వివరించారు. 60 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసినట్లు ప్రోగ్రాం అధికారి అశోక్‌రెడ్డి తెలిపారు.



శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యులు